ఏసీపీని కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు

నాంపల్లి కోర్టులు, మే 24 (నమస్తే తెలంగాణ): సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్)లో ఏసీబీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న టి.శ్రీరామ ఉమామహేశ్వర్‌రావును 10 రోజుల కస్టడీకి అప్పగించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) శుక్రవారం పిటిషన్‌ను దాఖలు చేశారు. అతిముఖ్యమైన విచారణ మిగిలిపోయిందని, అరెస్టు సమయంలో నిందితుడు తమకు సరైన సమాధానాలు ఇవ్వలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. సంపాదనకు మించి ఆస్తులను కూడబెట్టిన వివరాలను తెలుసుకునేందుకు అప్పట్లో సమయం సరిపోలేదని తెలిపారు. ఇంకా చాలా ఆస్తులు ఆయన పేరిట, తన కుటుంబ సభ్యులు, బినామీల పేరుతో ఉన్నట్టు ప్రాథమికంగా సమాచారం ఉన్నదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అశోక్‌నగర్‌లోని నివాసంలో జరిగిన సోదాల్లో లభ్యమైన స్థిర, చరాస్తులకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ల గురించి నిందితుడి నుంచి వివరాలు సేకరించాల్సి ఉన్నదని వివరించారు. ఇంకా కొన్ని ఆస్తుల వివరాలను నిందితుడు వివరించలేదని, ఒరిజినల్ డాక్యుమెంట్ల గురించి ఆయన వాంగ్మూలం ఈ కేసుకు కీలకమన్నారు. నిందితుడి ఇంటిలో జప్తు చేసిన ల్యాప్‌టాప్‌తో పాటు డైరీ, ఇతర పత్రాల గురించి వెల్లడించేందుకు ఆయన నిరాకరించారన్నారు. వ్యవసాయ భూములు, ప్లాట్ల కొనుగోలు విషయంలో ఎవరితో లావాదేవీలు జరిపిన అంశాలన్నింటినీ నిందితుడి ద్వారా తెలుసుకోవాల్సి ఉన్నదన్నారు. బహుమతుల రూపంలో ఎంత డబ్బులను పొందారన్న వివరాలను తెలుసుకోవాల్సి ఉందన్నారు. కాగా, నిందితుడి తరపు న్యాయవాదికి నోటీసులు జారీ చేయాలని ఏసీబీ కోర్టు జడ్జి అఫ్రోజ్ అక్తర్ ఆదేశాలు జారీ చేస్తూ..సోమవారానికి విచారణను వాయిదా వేశారు.

భార్యను కిరాతకంగా హతమార్చి..

ఆపై ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నం..

నిందితుడిని పోలీసులకు పట్టించిన స్నేహితుడు

ఘటన జరిగిన 20 రోజుల తర్వాత వెలుగులోకి

పోలీసుల తీరుపై అనుమానం..

దుండిగల్, మే 24: భార్యపై అనుమానం పెనుభూతంగా మారింది. వివాహమైన నాటినుంచే హింసించడం మొదలుపెట్టాడు. సైకోగా మారిన అతడు భార్యను కిరాతకంగా హతమార్చాడు. ఆపై ఆమె ప్రమాదవశాత్తు చనిపోయిందని నమ్మించేందుకు కుట్రపన్నాడు. అనంతరం తన స్నేహితుడి వద్దకు వెళ్లి విషయం చెప్పి, కత్తితో పొడుచుకున్నాడు. స్నేహితుడు 100 డయల్ చేసి విషయాన్ని పోలీసులకు చెప్పగా.. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాచుపల్లి పీఎస్ పరిధిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతురాలి తల్లిదండ్రులు కథనం ప్రకారం.. బాచుపల్లి సాయి అనురాగ్‌కాలనీలోని ఎంఎస్ఆర్ ప్లాజా, బీ బ్లాక్‌లోని 101 ప్లాజాలో ఉంటున్న నాగేంద్ర భరద్వాజ్(31), మధులత(29) దంపతులు. 2020, ఫిబ్రవరి 15న వీరి వివాహమైంది. వీరికి 17 నెలల కుమారుడు శ్రీజై ఉన్నాడు. దంపతులిద్దరూ హైటెక్‌సిటీలో వేర్వేరు చోట సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. పెండ్లి అయినప్పటి నుంచి నాగేంద్ర భరద్వాజ్ ప్రవర్తన అనుమానాస్పదంగా ఉంది. భార్యను పుట్టింటికి వెళ్లకుండా, ఎవరితో మాట్లాడకుండా హింసించాడు. అదనపు కట్నం కోసం వేధించాడు. దీంతో దంపతుల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలో శ్రీజై కాన్పు కోసం మధులత తన పుట్టింటికి వెళ్లగా.. కొడుకు పుట్టినప్పటికి కనీసం చూడడానికి వెళ్లలేదు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో పెద్దల సమక్షంలో పంచాయతీ జరుగగా.. భార్యను మంచిగా చూసుకుంటానని చెప్పి కాపురానికి తీసుకొచ్చుకున్నాడు. అయినప్పటికీ అతడి ప్రవర్తనలో మార్పు రాకపోగా.. భార్యపై వేధింపులు ఎక్కువయ్యాయి.

నిందితుడు నాగేంద్ర భరద్వాజ్, హత్యకు గురైన మధులత (ఫైల్)

ఉన్మాదిగా మారి కిరాతకంగా హత్య..

నిత్యం భార్యను చిత్రహింసలు, వేధింపులకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందే నాగేంద్ర భరద్వాజ్..ఈ నెల 4న ఉన్మాదిలా మారాడు. అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో భార్యపై దాడిచేసి, కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపాడు. గొంతులోనూ కత్తిని దింపాడు. ఆపై ఆమె శరీరాన్ని ముక్కలుగా కోసేందుకు యత్నించి విఫలమయ్యాడు. కుడికాలు మోకాలి కింద కట్‌చేసి, కాలుని వేరు చేశాడు. అంతటితో ఆగని నాగేంద్ర భరద్వాజ్.. ప్రమాదవశాత్తు మధులత మరణించినట్లు చిత్రీకరించేందుకు ఇంట్లో ఉన్న రెండు వంటగ్యాస్ సిలిండర్లను ఓపెన్ చేసి గ్యాస్‌లీకయ్యేలా చేశాడు. ఆపై విద్యుత్ స్విచ్ బోర్డులో రెండు వైర్లను పెట్టి షార్ట్ సర్క్యూట్ జరిగేలా ఏర్పాటు చేశాడు. అనంతరం తన కొడుకును తీసుకుని ఇంట్లోంచి బయటకు వెళ్లాడు.

పోలీసులకు పట్టించిన స్నేహితుడు

నాగేంద్ర భరద్వాజ్ నేరుగా చందానగర్‌లో ఉంటున్న తన స్నేహితుడు శ్రీనివాసులు ఇంటికి వెళ్లాడు. జరిగిన విషయాన్ని అతడికి చెప్పి.. తాను కత్తితో ఛాతీలో పొడుచుకున్నాడు. శ్రీనివాసులు వెంటనే నాగేంద్ర భరద్వాజ్‌ను సమీపంలోని ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించి, డయల్ 100కు ఫోన్ చేశాడు. విషయం తెలుసుకున్న బాచుపల్లి పోలీసులు నిందితుడిని 6న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఇప్పటి వరకు ఈ ఘటన బయటకు రాకుండా పోలీసులు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

మామపై అల్లుడు దాడి

వెంగళరావునగర్, మే 24: భార్యను కాపురానికి పంపడం లేదనే కోపంతో మామపై అల్లుడు కత్తితో దాడి చేశాడు. ఈ ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. యాదగిరినగర్‌కు చెందిన రామారావు (65) కుమార్తె మాధవి అలియాస్ శరణ్య(28)కు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. అనారోగ్యంతో భర్త చనిపోయాడు. ఇద్దరు బిడ్డలతో ఉంటున్న శరణ్యకు జీవితంలో ఓతోడు కోసం మరో పెండ్లి చేయాలని తండ్రి రామారావు భావించాడు. ఏపీలోని పాలకొల్లుకు చెందిన సుబ్రహ్మణ్యం(32)తో మూడు నెలల కిందట వివాహం జరిపించారు. పాలకొల్లులో స్వీట్ షాప్ నడిపే అతడు.. భార్యతో పాటు ఆమె ఇద్దరు పిల్లలను నెల రోజుల పాటు బాగానే చూసుకున్నాడు. ఆ తర్వాత భార్యపై అనుమానం పెంచుకున్నాడు. రెండో భర్తగా జీవితంలోకి ప్రవేశించిన సుబ్రహ్మణ్యం పెట్టే వేధింపులను కొన్నాళ్లు బిడ్డల కోసం శరణ్య భరించింది. మద్యం సేవించి ఇంటికి వచ్చే అతడు భార్యను అనుమానిస్తూ శారీరకంగా, మానసికంగా పెట్టే వేధింపులు తీవ్రం కావడంతో పుట్టింటికి వచ్చింది. తన భార్యను కాపురానికి పంపాలని.. ఖాతరు చేయకుంటే చంపేస్తానని అత్తింటి వారిని బెదిరించాడు. భర్త వేధింపులపై ఆమె తండ్రితో కలిసి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫ్యామిలీ కౌన్సెలింగ్ కోసం యూసుఫ్‌గూడ మహిళా పోలీసు స్టేషన్‌కు పంపించారు. శుక్రవారం మధ్యాహ్నం అత్తింటికి వచ్చిన సుబ్రహ్మణ్యం మామ రామారావుతో గొడవ పడ్డాడు. వెంట తెచ్చుకున్న బ్లేడ్‌తో రామారావు గొంతు కోశాడు. సమాచారం అందుకున్న మధురానగర్ పోలీసులు తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న రామారావును చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నిందితుడు సుబ్రహ్మణంను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

నకిలీ వైద్యుల గుట్టురట్టు

జూబ్లీహిల్స్, మే 24: నగరంలో నకిలీ వైద్యుల గుట్టురట్టయింది. ఐడీపీఎల్, చింతల్, షాపూర్‌నగర్‌లో తెలంగాణ వైద్య మండలి సభ్యులు శుక్రవారం జరిపిన తనిఖీల్లో 50 మందికి పైగా నకిలీ డాక్టర్లు పట్టుబడ్డారు. ఆయా ప్రాంతాల్లో క్లినిక్‌లు ఏర్పాటు చేసి రోగులకు ప్రమాదకర యాంటీబయోటిక్స్ కూడా ఇస్తున్నట్లు గుర్తించారు. డాక్టర్లుగా బోర్డులు పెట్టుకోవడంతో పాటు వాటికి అనుసంధానంగా మెడికల్ షాప్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు నడిపిస్తున్నారని అధికారులు వెల్లడించారు. 50 మంది నకిలీ వైద్యులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన అధికారులు.. ఇద్దరిని కటకటాల్లోకి పంపారు. తనిఖీల్లో వైద్యులు ప్రతిభా లక్ష్మి, కిరణ్ కుమార్, సన్నీ డేవిస్, ఇమ్రాన్ అలీ, కె.విష్ణుపాండు తదతరులు పాల్గొన్నారు.

ADMISSIONS OPEN FOR 2024-25
Last Date: 25th June 2024
JOB GUARANTEE
Courses offered in Audiology & Speech-Language Pathology
BASLP (4 Years Course)
Eligibility: Inter with Bi.P.C./M.P.C. with 50% Marks & for SC & ST 45% Marks
M.Sc. (SLP) (2 Years Course)
M.Sc. (Audiology)
Eligibility: BASLP/B.Sc. (ASLP) with 55% Marks & for SC & ST 50% Marks
B.Ed. Spl. Edn.(HI)
Eligibility: Any Degree with 50% Marks & for SC, ST, BC & PH 40% Marks
You may download the application form
www.helenkellersinstitute.in
Helen Keller's U.G. & P.G. College of Speech & Hearing
(Affiliated to Osmania University & Approved by R.C.I, New Delhi)
R.K. Puram, Secunderabad - 56.,
e-mail: hkirrdc@gmail.com
Ph: 9396662158 / 9849132708

INDIAN INSTITUTE OF MANAGEMENT & COMMERCE
6-1-91, Adj. to Telephome Bhavan, Khairtabad, Hyd-500 004.
(Sponsored by Vasavi Foundation) Affiliated to Osmania University
(Re-Accredited by NAAC with A+Grade) | An ISO 9001:2015 Certified College
Admissions are open for
B.Com. (Hons.), B.Com. (Comp. Applications), B.Com. (Business Analytics), B.B.A. & B.Sc. (Data Science)
FIRST YEAR ADMISSIONS-2024-25
Application forms and prospectus for admission into First Year of B.Com. (Hons.), B.Com. (Computer Applications), B.Com. (Business Analytics), B.B.A. & B.Sc. (Data Science) can be had from the office on all working days between 9.00 a.m. and 5.00 p.m.
Ph: 23237902, 23231542 PRINCIPAL

IDEAL DEGREE COLLEGE FOR WOMEN
Affiliated to Osmania University
An ISO 9001-2015 Certified Institution.
Behind Ideal Junior College Dilsukhnagar, Hyderabad-60.
Ph: 24150022, 24150222, 7671077624
2024-2025 COURSES OFFERED / DOST code : 11104
BBA, BBA - BUSINESS ANALYTICS
BCA - BACHELOR OF COMPUTER APPLICATIONS
B.Com 1) COMPUTER APPLICATIONS 2) REGULAR
B.Sc. (PHYSICAL SCIENCE) 1. MATHS, STATS, DATA SCIENCE 2. MATHS, STATS, COMPUTER SCIENCE 3. MATHS, PHYSICS, COMPUTER SCIENCE
B.Sc. (LIFE SCIENCE) 1. MICRO BIO, BIO TECH, CHEMISTRY 2. MICRO BIO, APPLIED NUTRITION, CHEMISTRY 3. MICRO BIO, CLINICAL NUTRITION & DIET, CHEMISTRY
PG - M.Sc. COMPUTER SCIENCE M.Sc. MICROBIOLOGY

రోడ్డుపై మద్యం తాగుతూ..హల్‌చల్

ప్రశ్నించిన వాకర్స్‌పై తిట్లపురాణం

ఇద్దర్ని అరెస్టు చేసిన పోలీసులు

మన్సూరాబాద్, మే 24: జన సంచారం ఉండే ప్రదేశంలో ఓ యువతీ యువకుడు మద్యం సేవిస్తూ.. నడి రోడ్డుపై హల్‌చల్ చేశారు. పొద్దుపొద్దునే రోడ్లపై ఇలాంటి పనులు చేయవచ్చా.. అని ప్రశ్నించిన మార్నింగ్ వాకర్స్‌ను దుర్భాషలాడారు. ఈ ఘటనను రికార్డ్ చేస్తున్న వాకర్స్ ఫోన్లను లాక్కునేందుకు ప్రయత్నించారు. అరగంట పాటు సదరు యువతీ యువకుడు మద్యం సేవిస్తూ రోడ్డుపై హంగామా చేసిన వీడియో సోషల్ మీడియాలు చక్కర్లు కొట్టింది. ఈ ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. నాగోల్ డివిజన్ పరిధి హిందూ అరణ్య సమీపం నుంచి ఫతుల్లాగూడ యానిమల్ కేర్ సెంటర్‌కు వెళ్లే మార్గంలో ప్రతినిత్యం వందలాది మంది మార్నింగ్ వాక్ చేస్తుంటారు. యథావిధిగా గురువారం ఉదయం 6 గంటల సమయంలో కూడా వాకర్స్ ఈ మార్గంలో వాకింగ్‌కు బయలుదేరారు. కారును నడిరోడ్డుపై నిలిపి.. బహిరంగ ప్రదేశంలో ఓ యువతీ యువకుడు బీరు సీసాలు చేతులో పట్టుకుని తాగుతూ కనిపించారు. అటువైపుగా వెళ్తున్న వాకర్స్ ఇది గమనించి.. జనసంచారం ఉండే ప్రదేశంలో ఇదేంటని ప్రశ్నించారు. దీంతో మద్యం మత్తులో ఉన్న యువతీ యువకుడు వాకర్స్‌పై తిరగబడ్డారు. 'ఈ ప్రదేశంలో మద్యం తాగవద్దని ఎక్కడైనా రాసి ఉందా.. ఇదేమైనా నిషేధిత ప్రాంతమా'.. అంటూ దుర్భాషలాడారు. ఈ ఘటనను రికార్డ్ చేస్తున్న వాకర్స్ సెల్‌ఫోన్లను లాక్కునేందుకు ప్రయత్నించారు. మద్యం మత్తులో యువతీ యువకుడు చేస్తున్న హంగామాను గమనించి.. పెద్ద ఎత్తున వాకర్స్ అక్కడి చేరుకోవడంతో చివరకు ఇద్దరు కారులో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ విషయంపై కొందరు నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రోడ్డుపై నిల్చుని మద్యం సేవిస్తూ ధూమపానం చేసిన ఇద్దరిని పోలీసులు గుర్తించారు. మద్యం తాగవద్దని వారించిన సీనియర్ సిటిజన్స్‌ను అసభ్యకరరీతిలో దూషించిన తార్నాకకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అలెక్స్ బోడిచెర్ల (25)తో పాటు సదరు యువతిని పోలీసులు అరెస్టు చేశారు. సదరు యువతి సైతం సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అని తెలిసింది.

మద్యం మత్తులో చిందేసి..

అబిడ్స్: మద్యం మత్తులో రోడ్డుపై న్యూసెన్స్ సృష్టిస్తున్న ఓ యువతిని అబిడ్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని కుటుంబ సభ్యులకు అప్పగించారు. శుక్రవారం మధ్యాహ్నం నాంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డుపై ఓ యువతి మద్యం సేవించి హల్‌చల్ చేసింది. పోలీసులు ఆ యువతిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆమెకు నచ్చచెప్పి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ విషయమై ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయలేదు.

ఎలక్షన్ సెల్ సిబ్బందిని అభినందించిన సీపీ

సిటీబ్యూరో, మే 24 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన రాచకొండ ఎన్నికల సెల్ అధికారులు, సిబ్బందిని శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి అభినందించి, వారికి రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో ఎన్నికల సెల్ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ.. రాచకొండ పోలీసుల పనితీరును డీజీపీ ఆఫీస్‌తో పాటు ఎన్నికల పరిశీలకులు ప్రశంసించినట్లు తెలిపారు.

IN THE COURT OF HON'BLE, I ADDL DISTRICT JUDGE M.M. DISTRICT, AT: MALKAJGIRI
O.S. NO. 57 OF 2024

Between:
1. Paila Lavanya, W/o. Late Paila Janardhana, Age: 52 years, Occ: House Wife. 2. Paila Sai Santosh, S/o. Late Paila Janardhana, Age: 24 years, Occ: Employee. Both are R/o. Flat No. 102, SREEVARU'S USHA RESIDENCY at Plot No. 9-A & 11, Defense Colony, Sainikpuri, Hyderabad-94. ...Plaintiffs
And
1. The Thasildar, Malkajgiri Mandal, MM Dist.
2. All Concerned ...Defendants
To
All Concerned (Defendant -No.2)

Whereas, Paila Lavanya and another, have instituted the above suit for declaration to declare them as the Legal Heirs and successors of Late Paila Janardhana, for **Schedule property's "A-Schedule"** Residencia Flat No. 102, consisting of 1830 Sft. in First Floor of the Residential Complex "SREEVARU'S USHA RESIDENCY" at Plot No. 9-A & 11 with undivided share of 70 Sq.yds. out of its area 700 Sq.yds. together with 100 Sft. earmarked Car Parking, under Sy.No. 218/1, situated at Defense Colony, Malkajgiri, within the limits of GHMC, in Block No. 37, Malkajgiri Circle and Mandal, Medchal-Malkajgiri District and Bounded by: North: Corridor, Staircase & Lift, South: Open to Sky, East: Open to Sky, West: Open to Sky. **"B-Schedule"** All that the open Plot bearing No. 25/R in Sy.No. 232/5 admeasuring 166.66 Sq.yds., situated at Gajuwaka, Greater Vishakapatnam, Vishakapatnam District and Bounded by: North: Plot No. 26/R, South: Plot No. 24/R, East: Plot No. 42/R, West: 30' Wide Road, **"C-Schedule"** All that the Residential Flat measuring 48 Sq.yds. beaing undivided and unspecified share out of total extent of 981 Sq.yds. with foundation Flat No. 401, measuring 1605 Sft., in Third Floor of Block-A of "TRILOK HIGHTS" constructed in Plot No's. MIG 98 and HIG -7, situated at Seethammadhara North Extension Layout Ward No. 26 covered by Survey No. 6 of Resapuvanipalam Village, within the limits of Municipal Corporation of Greater Vishakapatnam and Bounded by: North: Open setback, South: Staircase & Lift, East: Open setback, West: Open setback, **"D-Schedule"** All that the open land in Sy.No. 259/7 admeasuring 338.8 Sq.yds., situated at Anandapuram Village and Mandal, Vishakapatnam District and Bounded by: North: Land of E.Kanakam, South: Land of Mesala Satyam, East: Doner's Land, West: Cart way, **"E-Schedule"** All that the open Plot bearing No. 8 R in Sy.No. 176/3, 4, 12 admeasuring 399.555 Sq.yds., situated at Nagavaram Village, Munagapaka Mandal, Vishakapatnam Dist. and Bounded by: North: 40' wide Road, South: Plot No. 9, East: Plot No. 7R, West: 60' wide Road.

The above case is posted to **07-06-2024** at about 10-30 AM for filing any objection from any one for if no objection will receive from any one the matter will be decided on merits before the said Hon'ble Court.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
M/s. D.MADHUKER REDDY, P.SANGAMESHWAR
Advocates
H.No. 5-31, Buddha Nagar, Peerzadiguda, Uppal Depot, Medipally Mandal, MM Dist-98.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో భువనగిరి జోన్‌లో ఆంక్షలు

మద్యం దుకాణాలు మూసివేత,

144 సెక్షన్ అమలు : రాచకొండ సీపీ తరుణ్‌జోషి

సిటీబ్యూరో, మే 24 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా యదాద్రి- భువనగిరి జిల్లాలో ఈనెల 25వ తేదీ 4 గంటల నుంచి 27వ తేదీ 4 గంటలకు వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి తెలిపారు. ఈ నెల 27న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగనున్నది. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని భువనగిరి జోన్‌లో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. 26వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.

యువతి ముసుగులో.. యువకులకు గాలం

రూ.14 లక్షలు టోకరా.. నిందితుడి అరెస్టు

సిటీబ్యూరో, మే 24 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్‌లో అమ్మాయిల ముసుగులో యువకులకు గాలం వేసి, లక్షల రూపాయలు కుచ్చుటోపి పెడుతున్నారు. సైబర్‌క్రైమ్ ఏసీపీ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం.. మారం అశోక్‌రెడ్డి(23) సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో 'స్నాప్‌చాట్' వంటి సోషల్ మీడియాలోని యాప్‌లలో యువతుల పేరుతో నకిలీ ఐడీలు సృష్టించాడు. యువకులను ఆకర్షించి, ప్రేమ, పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే నిందితుడు స్నాప్‌చాట్‌లో ప్రణితారెడ్డి పేరుతో యువతి ఫొటో పెట్టి నకిలీ ఐడీ సృష్టించాడు. ఈ ఐడీకి వచ్చిన పలు రిక్వెస్టులకు స్పందించిన ప్రణితారెడ్డి అలియాస్ అశోక్‌రెడ్డి ప్రేమ, పెళ్లి వంటి మాయమాటలతో వారిని ఆకర్షించాడు. ఇది నమ్మిన యువకులు తమతో చాట్ చేస్తున్నది యువతిగా భావించి నమ్మేశారు. దీనిని ఆసరాగా చేసుకున్న నిందితుడు.. నేను చాలా ఇబ్బందుల్లో ఉన్నానని, తనను ఎలాగైనా ఆదుకోవాలంటూ బాధిత యువకులను వేడుకున్నట్లు నటించాడు. అది నమ్మిన యువకులు వేలు, లక్షల రూపాయలను నిందితుడు సూచించిన అకౌంట్లకు బదిలీ చేశారు. ఈ క్రమంలోనే నగరానికి చెందిన ఒక బాధితుడు పెద్దమొత్తంలో నగదును ఆన్‌లైన్ ద్వారా నిందితుడు సూచించిన ఖాతాకు బదిలీ చేశాడు. అనంతరం ఎంతకీ యువతి అందుబాటులోకి రాకపోగా.. తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వలేదు. అనుమానం వచ్చిన బాధితుడు సదరు యువతిపై ఆరా తీయగా ప్రణితారెడ్డి ముసుగులో ఉన్నది అమ్మాయి కాదు.. అబ్బాయని తెలుసుకున్నాడు. సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. మోసగించిన డబ్బుతో గేమింగ్, బెట్టింగ్ ఆడినట్టు అంగీకరించాడు. నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఆన్‌లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తులతో పరిచయాలు చేసుకోవద్దని, పెళ్లి సంబంధాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పద్మారావు నగర్ శాఖ (00311)
6-1-131/132, పద్మారావు నగర్ మెయిన్ పార్క్, ఎదురుగా, సికింద్రాబాద్-500 025

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

1) లేట్ శ్రీ సాగి రవీంద్రనాథ్, తండ్రి: సత్యనారాయణ రాజు యొక్క న్యాయవారసులు (ఎవర్నైనా ఉంటే), ఫ్లాట్ నెం. 304, శ్రీ బాలాజీ లేక్ వ్యూ క్యాజిల్, ప్రగతి నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500 072. 2) శ్రీమతి సాగి అనుపమ, భర్త: లేట్ సాగి రవీంద్రనాథ్, 1వ అంతస్తు, కెపిహెచ్‌బి కమర్షియల్ కాంప్లెక్స్, శివపార్వతి థియేటర్ ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500 072 (రుణగ్రహీతలు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పద్మారావు నగర్ శాఖకు బకాయి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీతోసహా 30-04-2024 నాటికి రూ. 5,66,735.72 (ఐదు లక్షల అరవై ఆరు వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పద్మారావు నగర్ శాఖ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారినే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 26-06-2024న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. వేలం కొరకు ఆస్తుల వివరణ, రిజర్వు ధర, బయానా, వేలం తేది మరియు సమయం, బిడ్ మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా రాజేంద్ర నగర్ మరియు జిల్లా ఆర్ఆర్ లోని, తెలంగాణ, ఆర్ఆర్ జిల్లా, రాజేంద్ర నగర్ మండలం, హైదరాకోట్ గ్రామం మరియు జిపి వద్దగల 753.32 చ.గజాల మొత్తంలో 20 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమితో పైజెంట్ పెరల్స్ అపార్ట్‌మెంట్‌లోని 1010 చ.అడుగుల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియా కలిపి మరియు టెర్రస్ మినహా), సర్వే నెం. 42/3/(భాగం)లోని ఫ్లాట్ నెం. 6/భాగం & 7 మరియు సర్వే నెం. 42/3లోని ఫ్లాట్ నెం. 8, 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401 కలిగిన ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ మరియు ఫ్లాట్ నెం. 402, తూర్పు: కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 406, పడమర: ఖాళీ.

రిజర్వు ధర: రూ. 23,50,000/- బయానా: రూ .2,35,000/-
ఇ-వేలం తేది మరియు సమయం: 26-06-2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు
బయానా మొత్తం దాఖలుకు చివరి తేది: ఇ-వేలం ప్రారంభం రోజున లేదా ఆలోగా
పై ఆస్తుల తనిఖీ కొరకు తేది & సమయం: 12-06-2024న మ॥ 2.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
ఆస్తుల తనిఖీ కొరకు సంప్రదించు వివరాలు: శ్రీ దేవ సింగ్ & 9712304353

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.unionbankofindia.co.in లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.com లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. కాగోరు బిడ్డర్లు సవివరమైన నియమ నిబంధనల కాపీని పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారి నుండి తీసుకొనవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేదీ: 23-05-2024
ప్రదేశం: హైదరాబాద్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ॥ జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-34210

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, EC